## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, అక్టోబర్ 24 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. రాజమండ్రికి చెందిన స్వర్గీయ కాకర్ల కృష్ణవేణి గారి 3వ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు కాకర్ల శేషగిరిరావు, కోడలు, మనవడు, మనవరాలు, అలాగే కూతురు వనుము పద్మ, అల్లుడు సత్యనారాయణ, మనవరాలు లిఖిత తదితరులు తమ తల్లిగారి జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆశ్రమ స్థాపకుడు బత్తల ప్రసాద్ మరియు ఆశ్రమంలోని వృద్ధులు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న వైసీపీ మండల కన్వీనర్



యాడికి, అక్టోబర్ 24 (అనంత ప్రభ)

యాడికి మండలం తూట్రాళ్లపల్లె గ్రామానికి చెందిన గువ్వల వారి వివాహ కార్యక్రమం యాడికి మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపం నందు శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు యాడికి వైసిపి మండల కన్వీనర్ మరియు తూట్రాళ్లపల్లె సర్పంచ్ ఎం సంజీవ రాయుడు పాల్గొని నూతన వధూవరులైన నగేష్ లక్ష్మి దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గుజ్జల నాగేశ్వర్ రెడ్డి, చిన్న రంగస్వామి, నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వాగ్దేవి హై స్కూల్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా యాడికి మండల కేంద్రంలోని వాగ్దేవి హైస్కూల్ లో పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు దేశం కోసం చేసిన సేవలను యాడికి ఎస్ఐ వెంకటరమణ, ఏఎస్ఐ వెంకటేష్ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పోలీస్ విభాగం సేవా తత్వం, క్రమశిక్షణ, మరియు అమరవీరుల త్యాగాల ప్రాముఖ్యతపై ప్రేరణాత్మక సందేశం అందించారు. అనంతరం వాగ్దేవి హై స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు పోలీస్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు

## పి జి ఆర్ ఎస్ లో ఇచ్చిన ఫిర్యాదులపై పరిశీలనకు వచ్చిన అధికారులు



యాడికి, అక్టోబర్ 24 (అనంత ప్రభ)

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో యాడికి మండలానికి చెందిన పలువురు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా అధికారులు శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో వీర్రాజుతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. నిట్టూరు గ్రామానికి చెందిన కొందరు ఉపాధి పనులు చేయనీయకుండా అడ్డుకుంటున్నారని, జిల్లా అధికారులకు ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రంగస్వామి తెలిపారు. అనంతరం జిల్లా అధికారులు మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతికూలికి ఉపాధి పనులు కల్పించాలని, ప్రతికూలిని ఉపాధి పనులకు తీసుకువెళ్లి పనుల వద్ద వారికి ఏమైనా సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు తెలిపారు. జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు, ఏపిడి పుల్లారెడ్డి, అసిస్టెంట్ పిడి సుధాకర్ రెడ్డి, ఏపీవో మద్దిలేటి, ఉపాధి టి ఏ లు పాల్గొన్నారు

## జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం




అనంతపురం, అక్టోబర్ 24 (అనంత ప్రభ)

స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని డి.పి.ఆర్.సి.మీటింగ్ హాల్ నందు నిర్వహించిన అనంతపురము జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం నందు ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. సమావేశం నందు చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ వజ్రకరూరు,పామిడి మండలాల్లో, హెచ్ ఎల్ సి కాలువ నుండి పంట పొలాల్లోకి నీరు వెళుతున్నాయని, పంట నష్టం జరుగుతుందని, కొందరు రైతులు పంటలు వేసుకోలేక పోతున్నారని, దీనిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.అదే విధంగా ఆయకట్టు ప్రాంతంలో పర్యవేక్షణకు లస్కర్ల కొరత ఉందని, ఉన్న లస్కర్లకు వేతనాలు ప్రభుత్వం సమయానికి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరారు. ఈ సమావేశంలో గౌరవ రాష్ట్ర ఆర్థిక మంత్రి మంత్రివర్యులు, ప్రభుత్వ విప్ గారు, శాసన సభ్యులు, యం.యల్.సి. శ్రీ శివరామి రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ గారు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే.. కాలనీల్లోకి నీరు వస్తోంది



అనంతపురం, అక్టోబర్ 24 (అనంత ప్రభ)

అనంతపురం గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ప్రస్తుతం వర్షాలకు కాలనీల్లోకి నీరు చేరుతోందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయన రుద్రంపేట పంచాయతీలో ముంపుకు గురైన విశ్వశాంతి నగర్ లో పర్యటించారు. అధికారులు స్థానిక టిడిపి నాయకులతో కలసి కాలనీ మొత్తం తిరిగారు. అక్కడ ఎంత మేర నీరు వచ్చింది... ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారన్నది ఆరా తీశారు. వచ్చే రెండు రోజుల్లో భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కాలనీవాసులకు చూపించారు. అలాగే అధికారులు కూడా అందుబాటులో ఉండాలన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 సంవత్సరంలో అనంతపురం నగరంలో భారీ వర్షం వచ్చి చాలా కాలనీలు నీట మునిగాయన్నారు. అప్పట్లో కొందరు వైసీపీ నాయకులు ఆక్రమణల వలన ఇబ్బందులు వచ్చాయన్నారు. వంకల్లో ఎక్కడా పూడిక తీయకపోవడం వలన కాలనీల్లోకి నీరు వచ్చిందన్నారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరిస్తున్నామన్నారు. వంకలకు ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని...త్వరలోనే అవి మంజూరవుతాయన్నారు. అకలంగా కురిసిన ఈ వర్షాలకు కాలనీలోకి నీరు వచ్చిందని.. కేవలం 50 కుటుంబాలకు మాత్రమే ఇబ్బంది కలిగిందన్నారు. ప్రస్తుతం సచివాలయాల్లో షెల్టర్ హోమ్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వచ్చే వర్షాకాలానికి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

## పోలియో పై అవగాహన ప్రోగ్రాం



రాయదుర్గం, అక్టోబర్ 24 (అనంత ప్రభ)

రాయదుర్గం మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో పోలియో పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ముఖ్యంగా జాగ్రత్తలే రక్షణ అని సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలియజేశారు మరియు పోలియో అనేది ప్రమాదకరమైన పోలియో వైరస్ వల్ల వచ్చే సాంక్రమిక వ్యాధి అని, ఇది ముఖ్యంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ఎక్కువగా ప్రభావితం చేస్తుందని, పోలియో వైరస్ నాడీ వ్యవస్థను దెబ్బతీసి పక్షవాతం లేదా శాశ్వత వికలాంగత్వం కలిగించే ప్రమాదం ఉందనీ మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలియజేశారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 24న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా రాయదుర్గం మండలంలోని మల్లాపురం గ్రామంలో పోలియో నిర్మూలనపై అవగాహన కార్యక్రమం మరియు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. పోలియో వైరస్ కాలుష్యమైన నీరు లేదా ఆహారం ద్వారా వ్యాపిస్తుందని, చెత్త, మలమూత్రాలు బహిరంగ ప్రదేశాల్లో ఉండడం, చేతులు సబ్బు తో కడుక్కోకుండా భోజనం చేయడం వంటి అలవాట్లు ప్రమాదాన్ని పెంచుతాయని తెలిపారు.పోలియో నివారణకు పుట్టినప్పటి నుంచే పిల్లలకు నిర్దిష్ట వ్యవధిలో పోలియో టీకాలు వేయించడం అత్యంత ముఖ్యమని చెప్పారు. ప్రతి సారి భోజనం ముందు, టాయిలెట్ తరువాత చేతులు సబ్బుతో కడుక్కోవాలి, పరిశుభ్రమైన తాగునీరు వాడాలి, ఆహారాన్ని కప్పి ఉంచాలి, చెత్తను సమర్థంగా పారవేయాలనీ , అలాగే మలమూత్రాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్లు ఎర్రిస్వామి, శ్రీనివాసులు, సూర్యనారాయణ, ఏఎన్ఎం పార్వతీ ,ఎంఎల్హెచ్పీ ప్రమీల పాల్గొన్నారు

## ఐ.ఈ. సి. ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్ అవగాహన ప్రోగ్రాం




గుమ్మఘట్ట , అక్టోబర్ 24 (అనంత ప్రభ)

ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ,మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు గ్రామ సర్పంచ్ హుమలత, సచివాలయం సిబ్బంది, ఆధ్వర్యంలో గుమ్మఘట్ట మండల పరిధిలోని సిరిగేదొడ్డి గ్రామంలో ఎయిడ్స్ పై నియంత్రణ అవగాహన ప్రోగ్రాం నిర్వహించారు గ్రామ ప్రజలతో హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పోస్టర్లు డిస్ట్రిబ్యూషన్ చేస్తూ ముఖ్యంగా తిలకిస్తున్న ప్రజలను ఉద్దేశించి.ఐ. ఈ. సి. ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్ హెచ్.ఐ.వి,ఎయిడ్స్ పై, సుఖవ్యాధులు , క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన, అవగాహన మీటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, చెడు వ్యసనాలు డ్రగ్స్, మాదకద్రవ్యాల అలవాటు నో చెప్పండి. అలానే కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ ఏక్ట్ 2017,ఏ. ఆర్. టి మందులు, ఏ పి సాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలానే హెచ్.ఐ.వి,ఎయిడ్స్ కరపత్రాలు ప్రజలకు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమల లో మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ,అకౌంటెంట్ లోకేష్, ఏ.ఎన్.మ్ నాగమణి,సర్పంచ్ హుమలత, సచివాలయం స్టాఫ్ పంచాయతీ సెక్రటరీ మధు,చిత్తప్ప , తిప్పారెడ్డి, ప్రకాష్,ఏ.ఎన్.మ్ సుగుణ, అంగన్వాడీ టీచర్స్ జయలక్ష్మి, శాంతమ్మ, ఆశవర్కర్స్ సత్యమ్మ, పీర్ఎడ్యుకేటర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కోనుప్పలపాడు గ్రామాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి





యాడికి, అక్టోబర్ 24 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామమైన కోనుప్పలపాడు గ్రామాన్ని శుక్రవారం తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి యాడికి సిఐ ఈరన్నతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై కేసులు నమోదు చేసామని, ప్రజలందరూ సోదర భావంతో ఐకమత్యంగా కలిసిమెలిసి జీవించాలని, గ్రామంలో గొడవలకు పోకుండా తమ పిల్లలను బాగా చదివించి మంచి ప్రయోజకులను చేయాలని సూచిస్తూ గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, గొడవల గురించి గాని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే డయల్ 100 కు గాని, లేదా యాడికి పోలీసులకు తెలియచేయాలన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ప్రేమ, పెళ్లి పేరుతో మోసం చేసిన మంచాల హరి ప్రసాద్ హర్షవర్ధన్ కు రీమాండ్



శింగనమల, అక్టోబర్ 24 (అనంత ప్రభ)

శింగనమల మండలం, సోదనపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలిక ను అదే గ్రామానికి చెందిన మంచాల నాగరాజు పెద్ద కుమారుడు మంచాల హరి ప్రసాద్ హర్షవర్ధన్ వయసు 19 , సుమారు ఒక సం., నుండి పరిచయం అతను నిన్ను ప్రేమిస్తున్నాను, పెళ్లి చేసుకుంటాను అని చెప్పి అమ్మాయి ని శారీరకముగా పలుసార్లు అమ్మాయిని తో కలవగా, ఆ అమ్మాయిని గర్భావతి చేసినాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు శింగనమల పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి, ఈ రోజు అనగా 24.10.2025 అనంతపురము రూరల్ డి ఎస్పి ఆద్వర్యం లో శింగనమల పి.యస్, సి ఐ , ఎస్ఐ మరియు సిబ్బంది తో కలసి కేసు లోని ముద్దాయి అయిన మంచాల హరి ప్రసాద్ హర్షవర్ధన్ కు అనంతపురము రూరల్ డి ఎస్పి అరెస్టు చేసి రీమాండ్ కు పంపడమైనది

## నూతన వధువరులను ఆశీర్వదించిన.. ధర్మతేజ



అనంతపురం, అక్టోబర్ 24 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కుందుర్పి మండల కేంద్రానికి చెందిన టీడీపీ నాయకుడు సజ్జల శ్రీనివాసులు ఆహ్వానం మేరకు అనంతపురం జిల్లా కేంద్రంలోని రజాక్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఆయన కుమారుడు సజ్జల కిషోర్ వెడ్స్ మానసల వివాహ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గారు..

## బస్సు ప్రమాద ఘటన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, అక్టోబర్ 24 (అనంత ప్రభ)

కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనలో బస్సులోనే చాలామంది ప్రయాణికులు సజీవదహనం అవ్వడం అత్యంత దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన కోరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్సలు అందుతున్నాయన్నారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## ఆర్ బి ఎస్ కే మొబైల్ వాహన రవాణా సేవలు ప్రారంభం



అనంతపురం, అక్టోబర్ 24 (అనంత ప్రభ)

అక్టోబర్ 24న రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం (ఆర్.బి.ఎస్.కె) మొబైల్ వాహనాన్ని డిఎం హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి గారు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం గత ఏడాది నవంబర్ 14వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం లో భాగంగా పుట్టుకతో వచ్చు లోపాలను గుర్తించిన పిల్లలతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు గుర్తించిన పిల్లలను జిల్లా సత్వర చికిత్స కేంద్రానికి ఈ వాహనం ద్వారా అనంతపురం జిల్లా కేంద్రానికి రిఫరల్ సిస్టం ద్వారా తీసుకురావడం జరుగుతుంది. తదుపరి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఓపి నంబర్: 99 లో సత్వర చికిత్స కేంద్రం నందు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు.చికిత్స అనంతరం పిల్లలందరినీ తిరిగి వారి స్వస్థలాలకు ఇదే వాహనంలో చేరుస్తామన్నారు . ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.నారాయణస్వామి, డి ఈ ఐ సి మేనేజర్ శ్రీమతి రజిత, డెమో నాగరాజు, డిప్యూటీ డెమో త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు